# డాక్టర్ సునీత

- జి. ఎస్. రమాదేవి

రాత్రి పదిగంటలయింది. ఆసుపత్రి అంతా నిద్రపోతున్నట్లుగా ప్రశాంతంగా ఉంది. కాని అక్కడక్కడ ఒకరో ఇద్దరో దగ్గుతున్నట్లూ, మూలుగుతున్నట్లూ వినిపిస్తున్నాయి.

సుధాకర్ బెడ్ మీద పడుకుని బెడ్ లైటు వెలుగులో పైన తిరుగుతున్న ఫాను వంక చూస్తూ ఏమేమో ఆలోచిస్తున్నాడు. ఫాను తిరుగుతున్నట్లే తలకూడా తిరుగుతోంది.

* *

ఆ ఆసుపత్రిలో రెండవ ఫ్లోరులో పదో నెంబరు బెడ్ దగ్గరకు వచ్చింది డాక్టర్ సునీత. సుధాకర్ కళ్ళు మూసుకుని ఉన్నాడు. నిద్రలో అప్పుడప్పుడు దగ్గుతున్నాడు. ఒక్కసారి అతని ముఖంలోకి చూసింది సునీత.

లోతుకుపోయిన విశాలమైన కళ్ళు. ఆ కళ్ళను చూస్తుంటే తను రాజేశ్వర్ కళ్ళను ముద్దు పెట్టుకుంటూ "రాజా! ఎంత పెద్ద కళ్ళు నీవి. ఆ కళ్ళనిండా నేనే నిండిపోవాలి రాజా!" అంటూ అతని కళ్ళలోకే చూస్తుండిపోయేది తను.

సన్నగా ఉంగరాలు తిరిగిన ముంగురులు కొసలు పైకి లేస్తున్న గుండ్రటి ముఖం కింది భాగం, పెరిగిన గడ్డం వాటిమధ్యనుంచి తొంగిచూసే వెన్నెల వంటి చిరునవ్వు. సన్నగా వచ్చే దగ్గును నిరోధించ ప్రయత్నించే సుందరమైన పెదవులు. చిక్కి శల్యమైన దవడలు. ఆజానుబాహు వేమో ఒక్కపోలు "అస్థిపంజరం" లా ఉన్నాడు. బహుశః ఆరోగ్యంగా ఉన్నప్పుడు, బహుశా సుందరంగా కనిపించేవాడు అనుకుంది సునీత.

అలా చూస్తున్న కొలది సునీత మనస్సులో రాజేశ్వర్ మెదిలాడు. ఒక్కసారిగా సునీత మనస్సు కలవరపడింది. ఎక్కడ ఉన్నారో! ఏం చేస్తున్నారో అనే ప్రశ్నలు నిరంతరం ఆమె మనసు కలచివేస్తున్నాయి. మళ్ళీ ఒక్కసారి అతని ముఖంలోకి చూసి, నిద్రపోతున్న అతన్ని లేపటం ఇష్టంలేక నెమ్మదిగా వెళ్ళిపోయింది సునీత.

ఉదయం 8 గంటలు. ఆసుపత్రి అంతా వచ్చిపోయేవాళ్ళతో చాలా సందడిగా ఉంది. అందరి మంచాల దగ్గ ఎవరో ఒకరు ఉన్నారు కాని సుధాకర్ దగ్గర ఎవరూ లేరు. ఒక్కడే మంచం మీద కూర్చుని అప్పుడే నర్సు ఇచ్చిపోయిన 'బ్రెడ్' తింటూ కిటికీ లోంచి శూన్యంలోకి చూస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు.

"ఎందుకీ జీవితం? తన జీవితానికి ఏమిటి అర్థం? అసలు ఏమయిపోయింది?

అసలు నేను బ్రతుకుతానా ? బ్రతకకపోయినా పరవాలేదు. జీవితంలో నేను కడసారిగా ఎవరినైతే చూడాలనుకున్నానో వాళ్ళను చూశాను. చూడటమేకాదు, వారిచేతనే సపర్యలు చేయించుకుంటున్నాను. ఇక నాకు కావలసింది ఏమీలేదు. ఇక చావుకైనా నేను సిద్ధమే" అనుకుంటూ చిరునవ్వు నవ్వాడు.

"ఏమిటండీ. మీలో మీరే నవ్వుకుంటున్నారు. అదేదో మాకూ చెబితే మేమూ సంతోషిస్తాంగా !" అంటూ అతని దగ్గరకు వచ్చింది సునీత.

"గుడ్ మార్నింగ్ డాక్టర్ ! ఏం లేదు ఏదీ ఆలోచించడంలేదు" అన్నాడు ఉలిక్కిపడుతూ.

"అది నన్ను మాయ చేయటానికి అని తెలుసునే వుంది. మీరు ఏమీ ఆలోచించకపోతే. ఎందుకలా ఉలిక్కి పడ్డారు ?" రెట్టిస్తూ అంది సునీత.

"చూడండీ మీలో మీరు ఇలా బాధపడుతూ కుళ్ళిపోతుంటే ఇక ఆరోగ్యం ఎలా బాగుపడుతుంది చెప్పండి ?" లాలనగా అంది సునీత.

"అబ్బే ! లేదు డాక్టర్ ఏం ఆలోచించటం లేదు." అన్నాడు సుధాకర్ ఎటో చూస్తూ.

"ఇంకా ఎందుకండీ అలా దాస్తారు. నిజం చెప్పండి ఇలా ఆలోచిస్తూనే రాత్రి నిద్రపోలేదు అవునా ?" మందలింపుగా అన్నది సునీత.

"లేదు డాక్టర్ బాగానే నిద్రపోయాను."

"సరే లెండి ! ఇంకా ఎందుకు వాదన. అయినా ఒకటడుగుతాను నిజం చెబుతారా ?"

"అడగండి. అబద్ధం చెప్పాల్సిన అవసరమేముంది."

"నేను తరచుగా చూస్తున్నాను. మీరు ఏదో ఆలోచిస్తుంటారు. రోజూ అలా ఆలోచిస్తూనే బాధ పడుతుంటారు. అసలు ఏమిటో మీ బాధ ? ఎందుకలా బాధ పడుతుంటారు ?" ఎంతో స్నేహంగా అడిగింది సునీత

ఆ ప్రశ్నతో సుధాకర్ ముఖంలో అనేక రంగులు మారాయి. "..........."

"ఏం మాట్లాడరేం ? నాతో చెప్పకూడదా అంత రహస్యమా ?" నిష్ఠూరంగా అంది.

"..............."

"పోనీ ఆ గొడవ వదిలెయ్యండి. ఇకనైనా, ఆ ఆలోచనలు మాని ప్రశాంతంగా నిద్రపోవటానికి ప్రయత్నించండి" అంటూ వెనక్కి తిరిగి వెళ్ళిపోతూ మళ్ళీ ఏదో గుర్తొచ్చినదానిలా సుధాకర్ వైపు తిరిగి "వెళ్ళే ముందు ఒక్కమాట ప్లీజ్ మీరు అలా బాధ పడేకంటే. స్నేహితులో, ఆప్తులో ఎవరికైనా చెప్పితే శాశ్వతంగా కాకపోతే కాస్త అయినా మనశ్శాంతి దొరుకుతుంది" అంటూ అతని ముఖంలోకి చూసింది.

ఆ మాటతో అతని కళ్ళల్లో ఆనందం మెరుపులా మెరిసి మాయమైపోయింది.

"అపార్థం చేసికోవద్దు డాక్టర్. నా గాధ వింటే ఎవరికైనా నామీద అసహ్యం కలుగుతుంది. దానితోపాటు జాలికూడా. కానీ డాక్టర్ నన్ను అసహ్యించుకున్నా నాకు సంతోషమే. కానీ జాలిపడితే మాత్రం అది నేను భరించలేను. అసలే మా వంటి దురదృష్టవంతులకు సేవ చేసిచేసి విసిగిపోతున్న మీకు, నా గాధ చెప్పి, ఇంకా విసిగించలేను అదీగాక ఎందుకో, ఏమో చెప్పలేను గానీ, మిమ్మల్ని, మీ చిరునవ్వు చూస్తూంటే నా బాధ మర్చిపోయి ఇలాగయినా బ్రతుకుతున్నాను. చెప్పటానికి అయితే నాకు అభ్యంతరంలేదు డాక్టర్. కానీ తీరా మీరు విన్న తరువాత నన్ను అసహ్యించుకుంటే, అది నేను భరించలేను." అంటూ ఆవేశంగా ఊగిపోతున్న అతన్ని దగ్గు తెర తుంచివేసింది.

"అరె ఒక్కసారిగా ఇంత ఉద్రేకంగా వచ్చేసిందేమిటీ ?" అంది అతన్ని సరిగా మంచంమీద పడుకోబెడుతూ.

"పరవాలేదు డాక్టర్. నా జీవితంలో ఇంత

విషయం అంతా చెపుతా మన్నారు. చెపుతావా ?" అంది కుతూహలంగా.

సుధాకర్ నెమ్మదిగా ఒక్క నిట్టూర్పు విడిచి "చెపుతాను [..]ర్, అంతా చెపుతాను, కానీ ఇప్పుడు కాదు [..]. మూడు రోజుల్లో చెపుతాను."

"అమ్మయ్యా! ఇప్పటికి తెగిందన్న మాట మీ ఆలోచన. సరే మీ యిష్టం వచ్చినపుడు చెప్పండి. హాయిగా కళ్ళుమూసుకుని, ఆలోచనలను అవతలకు నెట్టి నిద్ర పోవటానికి ప్రయత్నించండి [..] వస్తాను."

అంటూ లేచింది. వెనక్కి తిరిగి వెళ్ళబోతూ ఆగి "అన్నట్లు చెప్పటం మరిచాను. రేపు నాకు ఒక [..] ఆపరేషను ఉంది. బహుశ రేపు కనబడ నేమో [..]. మందులు అవీ జాగ్రత్తగా వాడుతుండండి వస్తాను" అంటూ వెళ్ళిపోయింది సునీత.

సుధాకర్ కళ్ళు మూసుకున్నాడు [..] తయారు పాడు ఆలోచనలు. "ఏమిటి చెయ్యటం? చెప్పటమా? [..] రెండు రోజుల్లో చెపుతానని మాట ఇచ్చాను. అయినా ఈ పూట సునీత మాటలు వేరే విధంగా వున్నాయేమిటి? ఒక వేళ తనను గుర్తుపట్టలేదు కదా? అయినా గుర్తుపడితే తనతో ఇలా మాట్లాడేదా? తన పిచ్చిగానీ;" అనుకుంటూ కళ్ళు మూసుకు పడుకున్నాడు సుధాకర్.

కాలం భారంగా గడుస్తోంది. ఎంత సేపటికి నిద్రపట్టలేదు.

ఇంతలో నెమ్మదిగా అడుగుల చప్పుడు వినిపించింది. నెమ్మదిగా కళ్ళు విప్పి చూశాడు సుధాకర్. బెడ్ లైటు ఆరిపోయింది కాటేజి అంతా చీకటిగా ఉంది. ఆ చీకట్లో ఎవరో వస్తున్నారు. సుధాకర్ కు ఒక్క క్షణం భయం వేసి కళ్ళు మిటకరించి ఆ శబ్దం వచ్చిన వైపు చూశాడు. అంతా చీకటి ఎవరూ కనిపించటం లేదు.

ఆ శబ్దం తన మంచం దగ్గరకు వచ్చి ఆగిపోయింది. ఒక్క నిమిషం నిశబ్దం. ఆ తరువాత తన కాళ్ళమీద ఎవరో రెండు చేతులు ఉంచి తీసినట్లు అయింది .... ఆ తరువాత గాజుల సవ్వడి... సుధాకర్ ఒక్క నిమిషం స్తంభించిపోయాడు.

"అంటే.... సునీత" ఆ తరువాత [..] మనస్సు పని చేయలేదు.

* * *

"హలో సునీత స్పీకింగ్ హియర్."

"..............."

"ఆఁ సుధాకర్ గారు కనిపించటంలేదా?"

"..............."

"అంతా వెదికారా?"

"..............."

"లేదు! ఉండండి నేనూ వెంటనే అక్కడికి వస్తున్నాను." అంటూ ఫోను క్రెడిల్ చేసి, తన గదిలోకి పరుగెత్తి చెప్పులు వేసుకుని "అమ్మా! నేను ఆస్పత్రికి వెళుతున్నా" అంటూ బయలుదేరింది.

"అదేమిటే ఇప్పుడేగా ఆస్పత్రి నుండి వచ్చావు. ఆపరేషన్ చేసివచ్చాను అలిసిపోయి ఉన్నాను అన్నావు? ఇంతలో ఏమయిందే? నేను మొదటే అన్నాను. ఈ డాక్టరు చదువు వద్దంటే విన్నావా?" విస్తారంగా అంది పద్మనమ్మగారు.

"అది కాదమ్మా! ఆస్పత్రిలో ఒక పేషెంటు కనిపించటం లేదు. అందులో చాలా సీరియస్ పేషెంట్. అందువల్ల [..]" అంటు తల్లి సమాధానం. తెచ్చిన కాఫీ అయినా తాగకుండా పరుగెత్తుకు వెళ్ళి కారులో కూర్చుంది సునీత.

* * *

ఆసుపత్రి అంతా హడావిడిగా ఉంది. నర్సులు కాంపౌండర్లు హడావిడిగా అటూ ఇటూ తిరుగుతున్నారు. సునీత పరుగెత్తుకు లోపలికి ప్రవేశించింది. పెద్ద డాక్టరు ఆమె

వైపు చూసి తల దించుకున్నాడు.

"సార్ ! ఏమయింది. సుధాకర్ గారు కనిపించారా ?" అప్పటికే ఆమె గొంతు గాద్గదిక మైంది. కళ్ళలో నీరూరింది. పెద్దడాక్టర్ ఆమె ముఖంలోకి ఆశ్చర్యంగా చూస్తూ "ఏమిటి అతను మీకు బంధువా ? మీరు ఇంతగా బాధ పడుతున్నారు"

సునీత పరిస్థితి వర్ణనాతీతం. కళ్ళ వెంబడి నీరు కారింది. మాటలు అతి కష్టంమీద వస్తున్నాయి.

"తెలియనివారు కాదు డాక్టర్ ! ఆయన నా ప్రాణం ! ఇన్నాళ్ళు అనుక్షణం ఎవరి కోసం నిరంతరం నిరీక్షిస్తున్నానో, ఎవరి కోసం ఎండిన మోడులా జీవిస్తున్నానో, ఎవరికోసం ఎనలేని బడబాగ్నిని ఎదలో భరిస్తూ. నాలో నేను కుమిలి పోతున్నానో అన్నిటికీ కారకులు సుధాకర్‌గారే, సుధాకర్ ఎవరో కాదు. నా భర్త రాజశేఖరే. అని నిన్ననే నేను గుర్తుపట్టగలిగాను.... అంటూ అచేతనంగా వాలిపోతున్న సునీతను "అరె" అంటూ క్రిందపడి పోకుండా ఆప గలిగారు, కాని ఆయన చేతుల్లోనే తెలివి తప్పి పోయింది సునీత.

* * *

సునీతకు మళ్ళీమెలకువ వచ్చేసరికి ఒక్క నిమిషం తను ఎక్కడ ఉన్నానో, కూడా అర్థంకాలేదు. నెమ్మదిగా జరిగినదంతా గుర్తుకు వచ్చింది. ఆమె హృదయాన్ని ఎవరో కర్కోటకుడు కఠినంగా పిండినట్లుగా అయింది. కన్నీరు జాలు వారి చంపలమీదుగా దిండును తడిపి వేసినాయి.

"నేనేమి అపకారం చేశాను రాజా, ఎందుకిలా చేశావు. నీవు లేకుండా ఎలా బ్రతకను, ఇక నాకు ప్రపంచంలో మిగిలిందెవరు. నేనెవరి కోసం బ్రతకాలి ?" ఆమె హృదయం రోదించింది.

నెమ్మదిగా లేచి మంచంమీద కూర్చుంది. నెమ్మదిగా మంచం దిగి సుధాకర్ బెడ్ వైపు నడిచింది. ఆ బెడ్ ఆమెను చూసి వెక్కిరించినట్లుగా అయింది. ఆ మంచంమీద కూర్చుని రాజశేఖర్ గురించి ఆలోచిస్తూ అటు ఇటూ మంచంమీద చూసింది సునీత. దిండుక్రింద కనిపించీ కనిపించకుండా ఉన్న కాగితం ఆమె దృష్టి నాకర్షించింది. ఆతృతగా ఆ కాగితంతీసి చదవటం మొదలు పెట్టింది సునీత

ప్రియమైన సునీతా ! !

నేనెవరో నీవు గుర్తు పట్టనపుడు నా గతం అంటే నా హృదయములోని బాధను చెప్పమని అడిగావు కదూ. కానీ ఏమని చెప్పను సునీతా. నిన్నటిదాకా నన్ను నీవు గుర్తు పట్టలేదు కదా అనుకున్నాను నన్ను ఒక రోగిలాగే అభిమానిస్తున్నావు అనుకున్నాను. కానీ నేను మూర్ఖుణ్ణి సునీతా ! ఏ భార్య అయినా, తన భర్త, అయినా తనతో కొంతకాలం కాపురం చేసిన భర్త తరువాత ఎడబాటు కలిగి, కొద్దిగా చిక్కిపోతే గుర్తు పట్టలేదు అంటే ఎవరు నమ్ముతారు సునీతా, నా వంటి గుడ్డివాడు తప్పితే.

ఇక నా గతం నీకు కురించి చెప్ప నవసరం లేదనుకుంటాను. అయినా, నేను నీ దగ్గరనుంచి వెళ్ళిపోయిం తరువాత ఏం జరిగింది ? నేను ఎందుకిలా జబ్బుపడిందీ, నీ ఎదుట ఉండికూడా లేనట్లు నిన్ను గుర్తుపట్ట నట్లు ఎందుకు నాటక మాడిందీ చెపుతాను.

అసలు నాగురించి ఏమీ చెప్పకూడదనుకున్నాను. కానీ చాలా ఆలోచించిన మీదట చెపుతున్నాను. అంతా చెప్పి నన్ను క్షమించమని అడుగుదా మనుకున్నాను కానీ నాకు ముఖం చెల్లలేదు సునీతా, ఒకవేళ నేను సిగ్గు విడిచి క్షమార్పణ వేడుకున్నా నీవు నన్ను క్షమిస్తావన్న నమ్మకం నాకు లేకపోయింది. కానీ రాత్రి నీవు నా పట్ల చూపిన పూజ్యభావం చూసిన తరువాత నన్ను క్షమిస్తావనే

అనుకుంటున్నాను. అయినా నేను నీకు ముఖం చూపించలేక పోతున్నాను. ఎందుకంటే నేను నీ పట్ల ప్రవర్తించిన తీరూ, అప్పటి నా ప్రవర్తనా నన్ను నిరంతరం వేధిస్తునే ఉన్నాయి.

ఒక రోజు నీవు నన్ను అడిగావు గుర్తుందా? "మీరు తాగుతారా?" అని అప్పుడు నేను సమాధానం ఎలా చెప్పాను. చాలా పెడసరంగా చెప్పలేదూ! ఆ తరువాత కూడా నీవు ఎంతో సర్దుకుపోతున్నా, నాలోని బలహీనత, నిరంతరం నాలో రగుల్కుతున్న బాధ, ఒక వైపు ఆడదంటే నాలో జీర్ణించుకు పోయిన అసహ్యం అప్పట్లో నన్ను ఆ విధంగా నడిపించినాయి. అందరూ దానినే అహంకారంగా భావించారు. అది వారి తప్పు కాదు

అసలు నేను ఎందుకిలా తాగుడుకి అలవాటు పడ్డానో నీకు తెలుసా? అవును నీకు ఎలా తెలుస్తుంది. ఏనాడైనా నేను చెపితే గదా!

అవి నేను బి. కాం. చదివేరోజులు, కాలేజీలో అందరికంటే ప్రథమంగా ఉండేవాడిని. అన్నిటిలో అందరికంటే నేనే ముందుండేవాడిని. అప్పట్లో పరిచయమైంది. ఒక అమ్మాయి, పేరు రోజా. రూపానికి, ఆమె ముందు రోజా దిగదుడుపు. రోజా అంటే రోజా పూవేనని భ్రమించాను. సహజమైన ఆశతో ఆ రోజాను అందుకోబోయాను. కానీ ఆ రోజా అడుగున ఉన్న ముళ్లు నన్ను కాటేసినాయి

సునీతా నేను మనస్ఫూర్తిగా, ప్రాణం కన్నా ఎక్కువగా ప్రేమించిన అమ్మాయి. ఎవరో తెలుసా? 10 రూపాయలు పారేస్తే ఎవరినైనా ప్రేమించే ఒక కులట. కానీ ఈ విషయం తెలుసేప్పటికే చాలా దూరం పోయాను ఆమె లేకుండా బ్రతుకలేని స్థితికి వచ్చాను. ఆమెకోసం నా ఆస్తిని అంతా త్యాగం చెయ్యటానికి కూడా సిద్ధపడ్డాను. ఒకరోజు నాకంటె ఎవరో శ్రీమంతుడు వచ్చాడట వాడితో లేచి పోయింది. ఆ తరువాత నేను ఇలా తాగుడు మొదలు పెట్టాను.

కాలం గడిచిపోయింది. ఎలాగో చదువు ముగించాను. ఆ తరువాత నాన్నగారి వ్యాపారం చూసుకుంటున్నాను. ఆ సమయంలోనే నీతో నా వివాహం నా ప్రమేయం లేకుండానే జరిగిపోయింది. అటు రోజానూ మర్చిపోలేను, ఇటు నిన్నూ సుఖపెట్టలేను ఇద్దరి మధ్యా శాకచెక్కలా నలిగిపోయాను. కానీ కొన్నాళ్ళకు అతి ప్రయత్నం మీద రోజామీద మోహకాంక్ష నీమీదకు మళ్ళించుకో ప్రయత్నించి సఫలం చేసుకున్నాను. కానీ అప్పుడప్పుడు రోజా గుర్తుకు వచ్చి మనసు వికలం అయిపోయేది. ఇవేమీ తెలియని నువ్వు ఎంత బాధను అనుభవించావో. అనే ఆలోచన ఇప్పుడు నన్ను మరింత వేధిస్తుంది.

ఆ తరువాత నా మనస్సును వ్యాపారం మీద కేంద్రీకరించాను. నేను పట్టింది బంగారం కావటం మొదలు పెట్టింది. అదివరకటి అప్పులు అన్నీ తీరిపోనూ, ఆ ఒక్క ఏడాదిలోనే 2 లక్షలు నికర లాభం తెచ్చింది. ఇదంతా నీవు వచ్చిన వేళావిశేషం అన్నారు. నాకూ అలానే అనిపించింది.

కొన్నాళ్ళ తరువాత ఆఫీసు పనిమీద ఒకసారి మద్రాసు వెళ్ళాల్సి వచ్చింది. వెళ్ళిన పని అయిపోయింది. రేపు తిరిగి వస్తాననగా ఆ రోజు నేను బసచేసిన హోటల్‌లో రోజా కనిపించింది. అప్పటి నుంచీ మళ్ళీ నా పతనం ప్రారంభమైంది.

ఎవరూ లేనప్పుడు రోజా నా గదిలోకి వచ్చింది. తనిప్పుడు ఎంతో మారిపోయానని, తనను ఒకడు సినిమాలలో వేషం ఇప్పిస్తానని ఇక్కడకు తీసుకు వచ్చి వదిలేసి పోయాడని చెప్పి, తను దిక్కులేని దానినని ఎంతో సేపు ఏడ్చింది. ఆమెను క్షమించాను. తిరిగి ఆమె

మత్తులో పడిపోయాను.

అపుడు వ్యాపారంలో నేనుచేసిన అశ్రద్ధకు చాలా పెద్ద నష్టంవచ్చింది. ఆ దెబ్బకుతట్టుకోలేక వ్యాపారం అంతా ఎవరికో అమ్మివేశాను. అమ్మివేసిన డబ్బు నీ పేర, బ్యాంకులో కొంతవేసి, నా ఖర్చులకని ఉంచుకున్న 10 వేలు బీరువాలో పెట్టి స్నానానికి బాత్‌రూమ్‌లోకి వెళ్ళివచ్చి చూసుకుంటే గదిలో రోజా లేదు. బీరువాలో డబ్బూ లేదు. అలా మళ్ళీ నన్ను మోసం చేసింది. అపుడు కానీ, ఆ తరువాత కానీ ఆ రోజా కంట బడితే నీ భర్త ఒక హంతకుడు కూడా అయి ఉండేవాడు. కొద్దికొద్దిగా మానుతున్న తాగుడు మళ్ళీ అధికం అయింది.

అప్పటినుండి ఆడవాళ్ళు అంటేనే పగ, ద్వేషం కల ఏర్పడిపోయినాయి. ఆకోపంలో నిన్ను చేయరాని అవమానాలు, హింసలకు గురిచేశాను.

అయినా నాకు మనశ్శాంతి దొరకలేదు. ఇక దేశం మీదకు పోయాను. ఎప్పుడు ఎక్కడ, ఎలా ఉన్నా విస్కీసీసా దగ్గర ఉండాల్సిందే.

ఇలా కొన్నాళ్ళు గడిచిపోయింది. నాదగ్గర ఉన్న డబ్బు పూర్తిగా హరించుకు పోయింది. రోజు గడవటమే కష్టంగా ఉంది. ఎన్నో ఉద్యోగాలకు ప్రయత్నం చేశాను. అన్నీ విఫలమైనాయి. చివరకు కూలీపని చేసి ఆ వచ్చిన సొమ్ముతో తాగి ఏ ఫుట్‌పాత్ మీదనో పడి నిద్రపోయేవాడిని.

కొన్నాళ్ళకు తరచుగా గుండెల్లో నెప్పి రావటం మొదలు పెట్టింది. కూలీ పని చెయ్యటం కష్టం అయింది. ఇక మరి తాగటానికో?

ఆ తరువాత ఒక కొట్టులో పద్దులు రాసే ఉద్యోగం దొరికింది. నెలకు 50 రూపాయలు. అలాగే రోజూ పని చేస్తున్నాను. రోజులాగే ఆ రోజూ పనిలోకి వెళ్ళవస్తూ గుండె నొప్పి దగ్గూ విపరీతంగా వచ్చి గుమ్మంలోనే స్పృహతప్పి పడిపోయాను. ఆ కొట్టాయన దయతలిచి నన్ను ఈ ఆస్పత్రిలో చేర్చాడు.

అప్పుడు నేను కళ్ళు తెరిచి చూసేసరికి ఎదురుగా కనిపించిన నీ ముఖం చూసి నన్ను నేనే నమ్మలేకపోయాను. ఇక్కడ నీవు ఎందుకు ఉన్నావో, ఎప్పుడు వచ్చావో అర్థం కావటంలేదు. ఆ తరువాత నువ్వు డాక్టరుగా ఇక్కడకు క్రొత్తగా వచ్చావని తెలిసింది. నా మనస్సుకు సంతోషం కలిగింది. కాని నువ్వు నన్ను ఎక్కడ గుర్తుపడతావోనని చాలా భయపడ్డాను.

ఆ తరువాత జరిగినదంతా నీకు తెలుసు. మొదట నీవు నన్ను గుర్తుపట్టావని నాకు తెలియదు. నిన్నను నీకు నా గతం గురించి ఎలా తెలియజేయటమా అని ఆలోచిస్తూ చివరికి ఇలా ఉత్తరంలో వ్రాసి ఇద్దామని ఒక నిర్ణయానికి వచ్చి అప్పుడే కళ్ళు మూసుకున్నాను అంతలో బెడ్ లైట్ ఆరిపోయింది

అంతలో నీ పాదాల సవ్వడి వినవచ్చింది. ఎవరా? అని చూస్తున్నాను. ఎవరైనా చూస్తారేమోనని సందేహంగా వెనక్కి చూస్తూ నాదగ్గరకు రావటం వెన్నెల కాంతిలో లీలగా కనిపించింది. దాంతో ఏం చేస్తావో చూద్దామని కళ్ళుమూసుకుని నిద్రపోతున్నట్లు పడుకున్నాను. నా కాళ్ళమీద నీ చేతులు వేసి కళ్ళ కద్దుకుంటున్న నిన్ను చూస్తే నాకు నిజంగా మతి పోయింది.

నిన్ను క్షమించమని అడగటానిక్కూడా నోరు రావటం లేదు సునీతా! అడిగితే నీవు కాదనవు నీలో ఆ సుగుణం ఉందని నాకు తెలుసు కానీ నా హృదయంలో ఇప్పుడు దావానలంలా గత స్మృతులు మండుతున్నాయి. ఆ మంటలు ఎప్పుడు చల్లారితే అప్పుడు

# వైద్య సలహాలు

ప్ర: భ. హిమాచంద్, గోపాలపురం.

ఆటలమ్మ అనునది ఏమిటి? ఎందువల్ల వస్తుంది? దీనికి పథ్యం చేయవలెనా?

జ: ఇది చాలా మంచి ప్రశ్న.

ఆటలమ్మ అనునది "వైరస్" అనే సూక్ష్మజీవుల వలన కలుగుతుంది.

ఆ జబ్బుతో బాధపడేవారు దగ్గేటప్పుడు లేక తుమ్మేటప్పుడు, తుంపరులు బయటకు వస్తవి. ఆ తుంపరులు "వైరస్" అనే సూక్ష్మజీవులతో నిండివుంటాయి ఆ తుంపరులు పీల్చినవారికి ఈ జబ్బు సోకుతుంది. లేకపోతే, బొబ్బలెండి, పొక్కులు ఎండి పొయ్యేటప్పుడు, అవి గాలికి పైకెగిరి, ఇంకొకరు అవి పీల్చినపుడు రోగం కలుగుతుంది

దేశంలోని మూఢాచారాలవల్ల ఈ జబ్బుకి క్షుద్రదేవతలవలన కలుగుతవి అని కొల్పులు కొలుస్తారు. ఇది శుద్ధ మూర్ఖత్వం. ఏ జబ్బుకు ఏ దేవతలు కారణం కావు. శాస్త్రం వెనుకబడ్డ రోజుల్లో దేవతలవలన ఈ రోగాలు వస్తవనే మూఢ నమ్మక ముంది. ఇప్పుడు శాస్త్రం అభివృద్ధి చెందింది.

ఈ జబ్బుతో బాధపడే టప్పుడు, ఆ యింటికి వేపాకు కడతారు. దానివల్ల ప్రస్తుతం ఆ ఇంట్లో ఇటువంటి జబ్బున్నదని అర్థం చేసుకోవాలి. కాబట్టి ఆ ఇంటికి వెళ్ళటం శ్రేయస్కరం కాదు అని తెలుసుకోవాలి.

ఆ జబ్బుతో బాధపడే ఇంట్లో, ఇల్లు శుభ్రంగా వుంచరు. పసుపు నీళ్ళు చల్లుతారు. ఇవన్ని అర్థంలేనిపనులు. ఇల్లు అతిశుభ్రంగా వుంచాలి.

జ్వరంతో వున్నప్పుడు అన్నం పెట్టటం మంచిదికాదు. జ్వరం వున్నప్పుడు, ఆకలి మాంద్యం, జీర్ణశక్తిలోప ముంటాయి కాబట్టి, జ్వరం తగ్గిన తరువాత బలమైన ఆహారం తీసుకోవాలి.

ఆటలమ్మకు టీకాలు పనిచేయవు ఒక పెద్ద అమ్మవారుకే టీకాలు పనిచేస్తాయి.

ఒక్కసారి ఆటలమ్మ వస్తే, రెండోసారి రాదు. అందుకని ఆటలమ్మ రావటం. ఒక్కసారి మంచిది.

**- డా॥ జొన్నలగడ్డ వీరాస్వామి**

---

రెక్కలు కట్టుకుని నీ ఒడిలో వాలుతాను చేసిన పాపానికి ఫలితం అనుభవించాలిగా. ఏది ఏమైన చివరిసారిగా నన్ను క్షమించమని మనస్ఫూర్తిగా అర్థిస్తున్నాను.

సునీతా! నాకోసం దిగులు పడవద్దు. కనీసం నా ఆఖరి నిమిషంలోనైనా నీ చల్లని ఒడిలో శాశ్వతంగా నిదురపోతాను. అపుడు మాత్రం నన్ను అసహ్యించుకోవు కదూ!

ఇంకొక మాట సునీతా! నీవు డాక్టరువు. నాలాంటి నిర్భాగ్యులకు ఆరాధ్య దేవతవు. ఎందుకూ పనికిరాని ఈ నిర్భాగ్యుని కోసం నీ కర్తవ్యం నీవు విడనాడవద్దని నా కోరిక. వారి సేవలోనే నీకు అనిర్వచనీయమైన ఆనందం కలుగుతుంది. ఎప్పటికైనా నీ చెంతకు చేరతాను.

ఇట్లు.
నీ భర్తనని చెప్పుకోలేని
రాజశేఖరం.

సునీత కళ్ళవెంబడి కన్నీళ్ళు కారుతుంటే, బాధగా ఆ ఉత్తరాన్ని మడుస్తూ: "రాజా నీవు అన్నట్లు నీ కోసం నిరంతరం నిరీక్షిస్తుంటాను. నీ ఆశయాన్ని నేను నెరవేరుస్తాను. కానీ నా నిరీక్షణ ఫలించేట్లు చెయ్యి!" అంటూ తన బెడ్‌వైపు నడిచింది డాక్టర్ సునీత.

★